ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో

✍️ మీకు నిజం రాసే ధైర్యం ఉందా?

అందుకు

వార్త సంధ్య మీ వేదిక!

రండి — ప్రజల గళంగా,

నిజం కోసం మాతో కలవండి.

ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 187 గురువారం 25 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 187 Thursday 25 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

తుంగభద్ర జలాల వినియోగంపై

కేంద్రం జోక్యం చేసుకోవాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తుంగభద్ర నికర వాటాజలాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలని సీఎం పిలుపు
- తుంగభద్ర జలాల్లో 15.9 టీఎంసీలు రావాల్సి ఉంటే ఐదారు టీఎంసీలకు మించి రావట్లేదన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఆర్డీఎస్ భద్రతకు చేపట్టాల్సిన పనులను అత్యవసరంగా గుర్తించాలని పిలుపునిచ్చారు



వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 24 :

తుంగభద్ర జలాలకు సంబంధిత అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నేడు జలసౌధలో అధికారులతో ఈ సమావేశం జరిగింది. తుంగభద్ర జలాలు, అంతర్ రాష్ట్ర అంశాలు, ఆర్‌డీఎస్ ఆధునికీకరణ పనుల అంశాలపై ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఇతర అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో చర్చించారు.తుంగభద్ర జలాల వినియోగంపై కేంద్రం జోక్యం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నికర వాటాజలాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలని అన్నారు. భగస్వామ్య రాష్ట్రాలతో సమన్వయ సాధనకు కేంద్రం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర జలాల్లో రాష్ట్రానికి 15.9 టీఎంసీలు రావాల్సి ఉందని సీఎం వెల్లడించారు.రాష్ట్రానికి 15.9 టీఎంసీలు రావాల్సి ఉండగా ఐదారు టీఎంసీలకు మించి రావట్లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నీటి వాటాల సమర్థ వినియోగానికి తుంగభద్ర బోర్డును పటిష్టం చేయాలని సూచించారు. ఆర్‌డీఎస్ ఆనకట్ట ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఆర్డీఎస్ భద్రతకు చేపట్టాల్సిన పనులను అత్యవసరంగా గుర్తించాలని పిలుపునిచ్చారు. రాజోలిబండ డైవర్షన్ కెనాల్ ఆధునీకరణకు రూ. 59 కోట్లు డిపాజిట్ చేశామని చెప్పారు. సొమ్ము డిపాజిట్ చేసినా రాజోలిబండ - మిగతా 2 లో



హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- అబ్దుల్లాపూర్‌మెట్‌లో చెరువు కబ్జా యత్నం భగ్నం
- కబ్జాలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా ఏజెన్సీ
- అక్రమ కట్టడాలు కూల్చివేసి ఫెన్సింగ్ ఏర్పాటు
- రెండేళ్లలో లక్ష కోట్లకు పైగా ఆస్తులను కాపాడిన హైడ్రా

వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 24 :

హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో భారీ కబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) భగ్నం చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో దాదాపు రూ.1,000 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో - మిగతా 2 లో

సీఎం రేవంత్ రెడ్డికి

హైకోర్టులో ఊరట



2 లో

- ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత
- 2019 నాటి కేసుల నుంచి రేవంత్ రెడ్డికి విముక్తి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల్లో క్లీన్ చిట్
- 2019 హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులు
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలపై విచారణ
- కేసుల కొట్టివేతతో రేవంత్‌కు ముగిసిన న్యాయపరమైన చిక్కులు

తెలంగాణలో జనసేన జోరు

- భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్
- తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన పవన్ కల్యాణ్
- తెలంగాణ జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం



వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 24 :

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ - మిగతా 2 లో



భారతీయులు అలాంటి పని చేయరు

- ఉక్రెయిన్‌లో భారత దళాలపై అమెరికాలో చర్చ
- జేడీ వాన్స్ భారత్ పేరును ప్రతిపాదించినట్లు వెల్లడి
- ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించినట్లు పుస్తకంలో ప్రస్తావన
- "భారతీయులు అలాంటి పని చేయరు" అని ట్రంప్ వ్యాఖ్య
- ఉక్రెయిన్‌పై శాంతి చర్చలకే భారత్ మద్దతు

వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 24 :

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల సమయంలో భారత సైన్యాన్ని శాంతి పరిరక్షక దళంగా పంపాలన్న ప్రతిపాదన ఓ దశలో అమెరికా అత్యున్నత స్థాయిలో చర్చకు వచ్చినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఆ ఆలోచనను అధ్యక్షుడు ట్రంప్ వెంటనే పక్కన పెట్టినట్లు తాజాగా విడుదలైన ఓ పుస్తకం వెల్లడించింది.అమెరికా జర్నలిస్టులు మ్యాగీ హాబర్‌మన్, జోనాథన్ స్వాన్ రాసిన 'రెజిమ్ ఛేంజ్: ఇన్‌సైడ్ ది ఇంపీరియల్ ప్రెసిడెన్సీ ఆఫ్ డొనాల్డ్ ట్రంప్' - మిగతా 2 లో



ఒకే వేదికపై 'ముగ్గురు' సీఎంలు

- నేడు తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం
- హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల సీఎంలతో పాటు కర్ణాటక సీఎం డీకే శివకుమార్
- రూ. 51 కోట్ల వ్యయంతో ఆరు నెలల్లో గేట్ల నిర్మాణం పూర్తి
- హోస్పేటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్న నేతలు

వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 24 :

ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జవసత్వాలు రానున్నాయి. ప్రాజెక్టుకు కొత్తగా అమర్చిన స్పిల్‌వే గేట్లను నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి - మిగతా 2 లో



తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు విస్తారంగా భారీ వర్షాలు

- 30వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు
- తెలంగాణలో 5 డిగ్రీల వరకు తగ్గనున్న ఉష్ణోగ్రతలు
- కోస్తాంధ్రలో, 28-30 మధ్య దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు
- తెలంగాణలోని 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్

వార్త సంధ్య, అమరావతి, జూన్ 24 :

ఎండలు, ఉక్కపోతలతో ఇబ్బంది పడుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది. రాబోయే వారం రోజుల పాటు (జూన్ 30 వరకు) రెండు రాష్ట్రాలలోనూ నైరుతి రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి, హైదరాబాద్ - మిగతా 2 లో

భారత్‌కు ఊరట..


4 నెలల కనిష్ఠానికి ముడి చమురు ధరలు

2 లో

ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి దేశవ్యాప్తంగా చర్చ
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ప్రాజెక్టు ప్రారంభోత్సవం
- రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభం
- ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందన్న సీఎం
- ఈ గని ద్వారా రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఏటా రూ.144 కోట్ల వరకు ఆదాయం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 600 మందికి ఉపాధి అవకాశాలు





వార్త సంధ్య, కర్నూలు , జూన్ 24 :

రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జొన్నగిరి గురించి చర్చ జరుగుతుందన్నారు. చమురు తర్వాత దిగుమతికి అధికంగా విదేశీ మారక ద్రవ్యం వాడేది బంగారానికే అన్నారు. ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైందని, - మిగతా 2 లో

కొందరు రిలాక్స్ అవుతున్నారు

అది కోవిడ్ కన్నా ప్రమాదకరం


- తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని కేడర్‌కు లోకేశ్ పిలుపు
- అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అవ్వడం కోవిడ్ కన్నా ప్రమాదకరమన్నారు
- 'రెడ్ బుక్' తన పని తాను చేస్తుందని, ఎవరికీ అనుమానాలు అవసరం లేదని స్పష్టీకరణ
- సర్వే ప్రక్రియ కారణంగా ఇంటింటికీ ప్రచారం కార్యక్రమం జులై 10కి వాయిదా
- కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, అంతా కూటమి ధర్మానికి కట్టుబడాలని సూచన

వార్త సంధ్య, అమరావతి, జూన్ 24 :

గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని, ఫేక్ వార్తలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని, అదే సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి-సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు ఎలా - మిగతా 2 లో

సంపాదకీయం

కృత్రిమ మాయలో మనిషి



'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది.కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం.తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి.ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరి వెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి-- తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

ఒకప్పుడు కేజీఎఫ్ ఇప్పుడు జొన్నగిరి

మొదటిపేజీ తరువాయి - భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుందన్నారు. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి, త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో 5 వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. స్వర్ణగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుందని స్పష్టం చేశారు.కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారం శుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించిన సీఎం, ప్లాంటు రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం" అని చంద్రబాబు అన్నారు."జొన్నగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుంది. ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుతుంది. ఇక్కడ నగల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆంధ్రప్రదేశ్ చిరునామాగా



మారింది. రాయలసీమకు ఇన్ని పరిశ్రమలు వస్తాయని అనుకున్నారా దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సిటీ కర్నూలులో వస్తోంది. వీలైనంత త్వరగా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం. 2028 నాటికి రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తాంమన్న సీఎం చంద్రబాబు.ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుందనీ సీఎం తెలిపారు. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ కూడా, మన రాష్ట్రంలో పండని పంటలు లేవు, దొరకని ఖనిజాలు లేవనీ గుర్తు చేశారు.కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్‌తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్న చంద్రబాబు కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం, కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకు వస్తామన్నారు. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నామని సీఎం ప్రకటించారు.అంతకుముందు హెలికాప్టర్లో 12 గంటలకు జొన్నగిరికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. జియో మైసూర్ సంస్థ ఎండి ప్రభాకరన్ గోల్డ్ ప్లాంట్లో బంగారం శుద్ధి చేసే ప్రాసెసింగ్ యూనిట్‌ను చంద్రబాబుకు తెలియజేశారు. ఉత్పత్తి అయిన బంగారం బిస్కెట్లు, చిన్నచిన్న బంగారు వస్తువులు చంద్రబాబుకు చూపించారు. అనంతరం సభ వేదిక చేరుకున్న సీఎం చంద్రబాబు, ఉత్పత్తి అయిన బంగారం బిస్కెట్లను ఐదు ప్రముఖ జ్యువెలరీ వ్యాపారస్తులకు సీఎం చేతుల మీదుగా అందజేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుతుందని దానికి జొన్నగిరి నుంచి స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.

కొందరు రిలాక్స్ అవుతున్నారు... అది కోవిడ్ కన్నా ప్రమాదకరం

మొదటిపేజీ తరువాయి -


ఉన్నామో, ఇప్పుడూ అదే స్ఫూర్తితో ఉండాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక కొందరు కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారని, ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు అని లోకేశ్ హెచ్చరించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడతాం, అధికారంలోకి రాగానే రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్న పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో కూర్చోవడం వల్ల నష్టపోయేది టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలే" అని హితవు పలికారు. గొడ్డలి పార్టీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి అధికారంలోకి వచ్చామని, ఈ స్ఫూర్తిని మరువొద్దని సూచించారు.గత ప్రభుత్వంలో బూతుల మంత్రులు కృష్ణా జిల్లా పరువు తీశారని, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. "మహనీయులు పుట్టిన ఈ జిల్లాలో ఒక బూతుల మంత్రి, ఇంకొకరు కార్యకర్తలను వేధించేవారు. భువనేశ్వరమ్మ గారిని కూడా అవమానించారు. వారి పేర్లను ఎర్రబుక్కులో రాస్తున్నానని ఆనాడే చెప్పాను. రెడ్ బుక్ తన పని తాను చేస్తుంది, దానిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు" అని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని లోకేశ్ వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 సిలిండర్లు, తల్లికి వందనం రెండో విడత వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 టీచర్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా 10,000 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఆ పనులకే రూ.2,000 కోట్లు ఖర్చుయిందని విమర్శించారు. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ అని, వారి తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు."ఎస్ఐఆర్" ప్రక్రియ కొనసాగుతున్నందున 'ఇంటింటికీ ప్రచారం' కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని లోకేశ్ ప్రకటించారు. బీజేపీ-జనసేన-టీడీపీ కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, "నో మిస్ ఫైర్, నో క్రాస్ ఫైర్, నో విడాకులు" అన్నదే తమ విధానమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

తెలంగాణలో జనసేన జోరు



మొదటిపేజీ తరువాయి - కార్యాచరణ మొదలుపెట్టారు.రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్/ఐపీఎస్ అధికారులు, తటస్థులను లైన్‌లోకి తెచ్చే బాధ్యతను ఈ ఏడుగురు సభ్యులకు అప్పగించారు.ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, డా. గడల శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర మాజీ మెడికల్ డైరెక్టర్),గొట్టిముక్కల నరేష్ రెడ్డి,అబ్దుల్ హనీఫ్,అల్లాడి తనీష్ (సినీ నటుడు),చిరాగ్ ప్రజీత్ గౌడ్,మేడూరి సరస్వతి (తెలంగాణ రాష్ట్ర మాజీ డీసీపీ).తెలంగాణ వ్యాప్తంగా వస్తున్న చేరికల విజ్ఞప్తులను ఈ జాయినింగ్స్ కమిటీ మొదట క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ తర్వాత ఆ రిపోర్టులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి క్లియరెన్స్ చేసి, నేరుగా అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తారు. అనంతరం పవన్ ఇచ్చే దిశా నిర్దేశం మేరకు త్వరలోనే హైదరాబాద్ వేదికగా భారీ ఎత్తున చేరికల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు.

ఒకే వేదికపై 'ముగ్గురు' సీఎంలు



రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా పాల్గొంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన కీలక నేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తం రూ. 51 కోట్ల వ్యయంతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టులో సంభవించిన వరదల సమయంలో ప్రాజెక్టు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. ఇది తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆ సమయంలో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వంలోని సాంకేతిక బృందం తాత్కాలికంగా స్టాప్-లాక్ గేటును ఏర్పాటు చేసి నీటిని నియంత్రించింది. ఈ ఘటన అనంతరం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి ప్రాజెక్టును పరిశీలించింది. భద్రతా కారణాల దృష్ట్యా పాత గేట్లన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.ఈ సిఫార్సుల మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. యుద్ధప్రాతిపదికన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 33 కొత్త గేట్ల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఈ కొత్త గేట్ల ఏర్పాటుతో వరదల సమయంలో నీటి ప్రవాహాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని, నీటి వృథాను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.రాయలసీమకు జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ప్రధాన కాలువ కింద కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో సుమారు 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తోంది. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలందరూ హోస్పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.


తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలాఖరు వరకు విస్తారంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి - వాతావరణ కేంద్రాలు వెల్లడించాయి. ఈ కాలంలో అనేక ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు, గంటకు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ విస్తారమైన వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే.. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలతో కూడిన ఉత్తర కోస్తా ప్రాంతాలలో నేడు (24న) అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29, 30 తేదీలలో ఇక్కడ వర్షాల తీవ్రత మరింత పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు వంటి దక్షిణ కోస్తా జిల్లాలలో ప్రారంభంలో మోస్తరు వర్షాలు ఉండి, జూన్ 28 నుండి 30 మధ్య విస్తారంగా భారీ వర్షాలు కురిసే వీలుంది. రాయలసీమ ప్రాంతంలో ఆరంభంలో తక్కువగా ఉన్నప్పటికీ, వారం చివర్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. తెలంగాణలో నేడు (24న) ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ సహా ఎనిమిది జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారం చివరి నాటికి హైదరాబాద్, రంగారెడ్డితో పాటు దక్షిణ జిల్లాలకు కూడా ఈ వర్షాలు విస్తరించనున్నాయి.

భారతీయులు అలాంటి పని చేయరు

మొదటిపేజీ తరువాయి - పుస్తకంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొన్నిరోజులకే వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు.ఆ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికరమైన సూచన చేసినట్లు పుస్తకం చెబుతోంది. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ అమలైతే అక్కడ శాంతి పరిరక్షణ కోసం యూరప్‌కు వెలుపల ఉన్న దేశాల సైన్యాన్ని వినియోగించవచ్చా? అని ఆయన ప్రశ్నించినట్లు రచయితలు పేర్కొన్నారు. ఆ సందర్భంలో భారత్ పేరును కూడా ఆయన ప్రస్తావించినట్లు తెలిపారు.అయితే ఈ ప్రతిపాదనపై ట్రంప్ నవ్వుతూ స్పందించినట్లు పుస్తకంలో ఉంది. "భారతీయులు అలా చేయలేరు. అలాంటి వ్యవహారాల కోసం ఖర్చు పెట్టరు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు రచయితలు పేర్కొన్నారు. అదే సమయంలో ప్రధాని మోదీతో తనకు ఉన్న స్నేహాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించినట్లు పుస్తకం వెల్లడించింది.ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే విధమైన వైఖరిని కొనసాగిస్తోంది. యుద్ధానికి బదులుగా చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పదేపదే చెబుతోంది. 'ఇది యుద్ధాల యుగం కాదు' అని ప్రధాని మోదీ పలుమార్లు స్పష్టం చేశారు. అయితే ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు.అయినా ఈ అంశం భారత్‌లో కూడా చర్చకు వచ్చింది. 2025 ఏప్రిల్‌లో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ కాల్పుల విరమణ అమలైతే పరిమిత స్థాయిలో శాంతి దళాలను పంపే అవకాశాన్ని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. యూరప్ వెలుపల ఉన్న దేశాలు కూడా శాంతి పరిరక్షణలో పాత్ర పోషించవచ్చని ఆయన అన్నారు.ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షణ కార్యకలాపాల్లో భారత సైన్యానికి విశేష అనుభవం ఉంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దక్షిణ సూడాన్, సోమాలియా, లెబనాన్ వంటి దేశాల్లో భారత బలగాలు గతంలో సేవలందించాయి. అయినప్పటికీ ఉక్రెయిన్ విషయంలో అలాంటి ప్రతిపాదన ఎప్పుడూ చర్చకు రాలేదు.

సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట



మొదటిపేజీ తరువాయి -తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది.2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు.ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.

భారత్‌కు ఊరట.. 4 నెలల కనిష్ఠానికి ముడి చమురు ధరలు

76 డాలర్ల సమీపంలో బ్రెంట్ క్రూడ్ ధర

నెల రోజుల్లో 20 శాతానికి పైగా తగ్గిన ధరలు

అమెరికా-ఇరాన్ చర్చలతో తొలగిన సరఫరా భయాలు

భారత్‌కు దిగుమతి వ్యయంలో ఊరట


హర్మూజ్‌లో అంతరాయం వస్తే మళ్లీ పెరగొచ్చని హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి - కొన్ని రోజుల క్రితం వరకు ప్రపంచ మార్కెట్లను కలవరపెట్టిన చమురు ధరలు ఇప్పుడు క్రమంగా దిగొస్తున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ప్రయత్నాలు ముందుకు సాగడం ఇందుకు ప్రధాన కారణాలు. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి చేరాయి. ఇది చమురు దిగుమతులపై ఆధారపడే భారత్‌కు శుభవార్తగా ఊరటనిచ్చే విషయం.బుధవారం ట్రేడింగ్‌లో అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల సమీపంలో కొనసాగింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ధర 72 డాలర్ల వద్ద ట్రేడైంది. ఒకే రోజులో ఈ రెండు సూచీలు ఒక శాతానికి పైగా తగ్గాయి. గత నెల రోజుల్లో బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు 20 శాతానికి పైగా పడిపోవడం గమనార్హం.ఇరాన్ సంక్షోభం ప్రారంభమైన సమయంలో హర్మూజ్ జలసంధి మీదుగా చమురు సరఫరా దెబ్బతింటుందనే భయాలు మార్కెట్లను కలవరపరిచాయి. అయితే పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో నిలిచిపోయిన చమురు ట్యాంకర్లు మళ్లీ ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం రావడంతో మార్కెట్లలో ఆందోళన తగ్గింది.అమెరికా, ఇరాన్‌తో పాటు ప్రాంతీయ దేశాల మధ్య జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు కూడా పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నాయి. సరఫరాలో పెద్ద అంతరాయం ఉండకపోవచ్చనే అంచనాలు బలపడటంతో చమురు ధరలపై ఒత్తిడి పెరిగింది. దీంతో ప్రపంచ ఇంధన మార్కెట్లలో గత కొంతకాలంగా కనిపించిన ఆందోళన తగ్గుముఖం పట్టింది.చమురు ధరల తగ్గుదల భారత్‌కు ప్రత్యేకంగా లాభదాయకంగా మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దేశం తన అవసరాల్లో ఎక్కువ భాగం ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి ధరలు తగ్గితే దిగుమతి వ్యయం తగ్గుతుంది. ద్రవ్యోల్బణంపై ఒత్తిడి కూడా కొంత మేర తగ్గే అవకాశం ఉంటుంది.అయితే పరిస్థితి పూర్తిగా సద్దుమణిగిందని చెప్పలేమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో మళ్లీ ఏదైనా అంతరాయం ఏర్పడితే ధరలు మరోసారి పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అందువల్ల ఇంధన మార్కెట్లు ఇంకా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి.

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో రూ.1000 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి -

ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. చుట్టూ రేకులతో ఫెన్సింగ్ వేస్తుండగా రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, అక్రమ నిర్మాణాలను తొలగించి, ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేసింది.మరోవైపు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మల్రెడ్డిపల్లి గ్రామంలోని చెరువు కబ్జాను కూడా హైడ్రా అడ్డుకుంది. పట్టా భూమిలో ఆర్ఎంసీ యూనిట్ ఏర్పాటు చేసిన ఓ వ్యక్తి, వ్యర్థాలను చెరువులోకి డంప్ చేస్తూ సుమారు ఐదెకరాల చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు దర్యాప్తు చేసి, చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) పరిధిలో కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను తొలగించారు. చెరువులోకి వేసిన మట్టిని వెంటనే తొలగించాలని కబ్జాదారుడిని హైడ్రా ఆదేశించింది.కాగా, గత రెండేళ్లలో హైడ్రా ఏజెన్సీ



రూ.1.10 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ చెరువులు, నాలాలు, పార్కులు, భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు ఈ నెల ప్రారంభంలో వెల్లడించింది. వచ్చే ఏడాది నాటికి రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

తుంగభద్ర జలాల వినియోగంపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి - డైవర్షన్ కెనాల్ పనులు పూర్తి కాలేదని వెల్లడించారు. రాజోలిబండ డైవర్షన్ కెనాల్ పనులపై ప్రధానంగా ప్రస్తావిస్తానన్నారు. ఈ కెనాల్‌లో వెంటనే పూడిక తీసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పూడికతీతతో పాటు 2004లో నిపుణుల కమిటీ ఇచ్చిన సూచనలు పాటించాలని సూచించారు. మలమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలని పిలుపునిచ్చారు. ఆర్డీఎస్ పరిధి రైతుల ఇబ్బందులను సీఎంకు వివరించామని ఆర్డీఎస్ మాజీ ఛైర్మన్ సీతారామ్‌రెడ్డి పేర్కొన్నారు. తాము చెప్పిన అన్ని విషయాలను సీఎం విన్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం చెప్పారని వెల్లడించారు. సీఎం, మంత్రులు ఉత్తమ్, జూపల్లికి ధన్యవాదాలు తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశం

ప్రభుత్వ విపు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ టి పి సి సి వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 24 : తెలంగాణలోమునుపటికాంటే ఎనబై లక్షల టన్నుల ఎక్కువ ధాన్యం రావడంతో కొనుగోలుపై కొంత ఆలశ్యం కావటం సహజం దానికి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడానికి ప్రెస్ మీట్ నిర్వహించి వాస్తవ పరిస్తి తులను వివరించిన ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు

జగన్నాధపురంలో విత్తన మేళా నిర్వహణ

జగన్నాధపురంలో విత్తన మేళా - వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి: సర్పంచ్ కుంజా వినోద్



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24 (వార్త సంధ్య) : ములకలపల్లి మండలం జగన్నాధపురం రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు మేళాలో జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందేశం అనంతరం ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్స్‌ను రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, సీతాయిగూడెం మాజీ సర్పంచ్ కారం సుధీర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వాతావరణ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సిఫారసు చేసిన ఏడు రకాల విత్తనాలను మాత్రమే వినియోగించాలని, పప్పుధాన్యాల సాగును పెంచేలా వ్యవసాయ అధికారులు రైతులను చైతన్యపరచాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, ఏడీఏ రవికుమార్, ఏవో అరుణ్‌బాబు, ఏఈవోలు, క్లస్టర్ పరిధిలోని ఐదు గ్రామపంచాయతీల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ -24 (వార్త సంధ్య) : ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఎఐుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత అధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం.59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి, మైదంబండ గ్రామంలోని సర్వే నెం.113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని, భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్ , మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్, ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై, అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎక్లాస్ పూర్ లో మహిళా గ్రామ సభ





మంథని, జూన్ 24 (వార్త సంధ్య) : మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా గ్రామసభ నిర్వహించారు. మహిళా గ్రామ సభలో గ్రామ పరిశుభ్రత, చెత్త సేకరణ మరియు మద్యపాన సేవనం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అలాగే మద్యపానాన్ని నివారించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు. మహిళలు తమ సమస్యలు, సూచనలను తెలియజేయగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

నిమ్స్‌లో రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24 (వార్త సంధ్య) : హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన రోగులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన పెంకే మోహన్‌కు అత్యవసర శస్త్రచికిత్స కోసం రూ.2.75 లక్షల విలువైన ఖాజా చెక్కును అందజేశారు. అలాగే ములకలపల్లి మండలం మధారం పంచాయతీ మంగపేట గ్రామానికి చెందిన కుంజా వెంకటేశ్వర్లుకు రూ.2.50 లక్షల ఖాజా చెక్కును అందించి ఆర్థిక సహాయం చేశారు. మొత్తంగా రెండు ఖాజా చెక్కుల ద్వారా రూ.5.25 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

చాతకాండలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...

మద్యం మత్తులో మునిగిపోతున్న గ్రామం

అర్ధరాత్రి వరకూ విక్రయాలు..

కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలోకి

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 24 (వార్త సంధ్య) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చాతకొండ గ్రామంలో అక్రమ బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి రోజురోజుకూ అదుపు తప్పుతుండటంతో గ్రామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మాత్రమే కాకుండా కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మద్యం కావాలంటే ఎప్పుడైనా దొరికే పరిస్థితి ఏర్పడిందని, దీంతో యువతతో పాటు కూలీ వర్గాలు మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలి పనులు చేసి కుటుంబాలను పోషించే అనేక మంది తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని మద్యం కోసం ఖర్చు చేస్తున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. దీంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుండగా, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి అవసరాలకు ఖర్చు చేయాల్సిన డబ్బు మద్యం దుకాణాల వద్ద ఖర్చవుతుండటంతో అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని పేర్కొంటున్నారు. అక్రమ మద్యం విక్రయాల కారణంగా గ్రామంలో కుటుంబ కలహాలు, గొడవలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యానికి బానిసలైన కొందరు వ్యక్తులు అనారోగ్యానికి గురవుతుండటంతో పాటు కుటుంబ సభ్యులపై వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై ఈ పరిస్థితి తీవ్ర ప్రభావం చూపుతోందని అంటున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రశ్నించిన వారికి కొందరు నిర్వాహకులు బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించలేదని, గ్రామంలో ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహిస్తే అసలు పరిస్థితి బయటపడుతుందని అంటున్నారు. గ్రామ యువత భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా, కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చాతకొండలో కొన సాగుతున్న అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో శాంతిభద్రతలు, సామాజిక పరిస్థితులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తు న్నారు. అక్రమ బెల్ట్ షాపులకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

గోదావరిఖని ఏసీపీ రమేష్



మంథని, జూన్ 24 (వార్త సంధ్య) : జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా,జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని రిషిత ఫంక్షన్ హాల్‌లో మంథని సీఐ బుద్దె స్వామి,ఎస్సై మల్లయ్య ఆధ్వర్యంలో కాకతీయ హైస్కూల్, అలోక్ హైస్కూల్, మేరీ మెట్రిక్యులేషన్ స్కూల్,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ గురుకులం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, గతంలో గంజాయి వంటి మత్తు పదార్థాల గురించి చాలా మందికి అవగాహన కూడా ఉండేది కాదని, ముఖ్యంగా 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల తల్లిదండ్రులను, పెద్దలను అడిగితే వారి జీవితంలో గంజాయిని చూసిన సందర్భాలు కూడా చాలా అరుదుగా ఉండేవని అన్నారు. కాలక్రమేణా ఇతర ప్రాంతాల నుంచి ఈ మత్తు పదార్థాలు రాష్ట్రాలకు,జిల్లాలకు, గ్రామాలకు విస్తరించాయని పేర్కొన్నారు.ఒకసారి గ్రామాల్లోకి ప్రవేశించిన తర్వాత అవి కుటుంబాల వరకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాలు యువత శారీరక,మానసిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని,వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.సినిమాలు,సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా యువత సానుకూల అంశాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు ఆకర్షణలు, ధూమపానం,మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే సందేశాలకు ప్రభావి తమవ కుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వృత్తులు చేస్తున్న యువకుల్లో కూడా ధూమపానం, మద్యం, గంజాయి వంటి అలవాట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి చెడు అలవాట్లు క్రమంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.యువత ఎక్కువగా ఈ మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉన్నందున వారికి అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినా నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు,ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు.

ఐఎన్‌టీయూసీలో భారీగా ఆటో డ్రైవర్ల చేరిక

సూపర్ బజార్‌లో ఆటో అడ్డా ప్రారంభం..


జెండా ఆవిష్కరించిన కోనేరు చిన్ని



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 24 (వార్త సంధ్య) : కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంతంలో ఆటో వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన సుమారు 100 మంది ఆటో డ్రైవర్లు ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో చేరారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ బజార్‌లో ఏర్పాటు చేసిన ఆటో అడ్డా జెండాను కోనేరు చిన్ని ఆవిష్కరించారు. అనంతరం యూనియన్‌లో చేరిన ఆటో డ్రైవర్లకు కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాట్లాడిన కోనేరు చిన్ని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి అండగా నిలుస్తుందని తెలిపారు. కొత్తగూడెం ప్రాంతంలోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ఆటో డ్రైవర్లకు చేరేలా కృషి చేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కూడా వారికి తగిన ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో రాపిడో సేవల రద్దు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా యూనియన్ పలు ఉద్యమాలు చేపట్టిందని గుర్తుచేశారు. ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు పోరాటం కొనసాగిస్తామని, డ్రైవర్ల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావి రాంబాబు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లంగి శ్రీనివాస్, భాషా పాషా తదితర నాయకులు, ఆటో డ్రైవర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

సుజాతనగర్ ఎస్సై రుమాదేవి హెచ్చరిక



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 24 (వార్త సంధ్య) : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని సుజాతనగర్ ఎస్సై రుమాదేవి హెచ్చరించారు. వ్యవసాయ సీజన్ నేపథ్యంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు వాటి నాణ్యత, గడువు తేదీ, తయారీ సంస్థ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. తక్కువ ధరలకు ఆశపడి అనధికార విక్రేతల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని, అనుమానాస్పద విక్రయాలపై వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ విత్తనాల నిల్వలు, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, రైతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లులు భద్రపరచుకోవాలని ఎస్సై రుమాదేవి సూచించారు.


ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 24 (వార్త సంధ్య) : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలాజీ నగర్ పరిధిలోని జవహర్‌నగర్‌లో ఉన్న సిపిఐ కాలనీ జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ మరియు రెడ్డి కమ్యూనిటీ హాల్‌లలో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'రేవంతన్న కానుక' ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల లీడర్ శోభా రెడ్డి, ఆర్‌పీ లక్ష్మీ, ఆర్‌పీ రేణుక, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రేణు కుమార్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి, విజయరాయి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

పద్మశ్రీ మురళీ మోహన్‌కు శ్రేయోభిలాషుల ఘన స్వాగతం



వార్తా సంధ్య కూకట్‌పల్లి : ప్రముఖ సినీ నటుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, సామాజిక సేవకుడు మరియు సినీ నిర్మాత మాగంటి మురళీ మోహన్ కి ఘన స్వాగతం లభించింది. ఇటీవల ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్న ఆయన, తన జన్మదినోత్సవం నాడు ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందలపు సాయిబాబు చౌదరి, కాజా నవీన్, రామ్, కంటా భీమేశ్వరరావు, మందలపు త్రినాథ్ చౌదరి తదితరులు పాల్గొని మాగంటి మురళీ మోహన్ ని ఆత్మీయంగా అభినందించారు. అనంతరం విమానాశ్రయ ప్రాంగణంలోనే కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాల సినీ ప్రస్థానంతో పాటు సామాజిక సేవలో మురళీ మోహన్ అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఈ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవిస్తూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది: బండి రమేష్



వార్తా సంధ్య కూకట్‌పల్లి : పార్టీ అభివృద్ధి కోసం మన బాధ్యతను మనం నిర్వర్తిస్తూ పోతే, అర్హులైన నాయకులను గుర్తించే బాధ్యతను పార్టీ చూసుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం ఆధ్వర్యంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండి రమేష్ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ పార్టీకైనా, దేశ అభివృద్ధికైనా యువతే వెన్నెముక అని ఆయన కొనియాడారు. పార్టీ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మరింత దగ్గరవ్వాలని, తద్వారా మరిన్ని ఉన్నత అవకాశాలు లభిస్తాయని సూచించారు. తన కష్టాన్ని గుర్తించే పార్టీ తనకు సముచిత స్థానం కల్పించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గంలో రమేష్, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చేందుకు ప్రతి ఒక్క కార్య కర్త నేటి నుంచే గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ ఇంచార్జ్ భవ్య, మేడ్చల్ మల్కాజ్‌గిరి డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ రామ్ ప్రసాద్, స్టేట్ సెక్రటరీ రమ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక అజయ్ తో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనప్రియ నగర్‌లో వైభవంగా త్రికూటాలయం ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్



వార్తా సంధ్య కూకట్‌పల్లి : బోరబండ గాయత్రీ నగర్ పరిధిలోని జనప్రియ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయగణపతి, శ్రీ సీతారామాంజనేయ స్వామి శ్రీ త్రికూటాలయ ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, స్వామివార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ నూతన నిర్మాణాన్ని, వేడుకలను విజయవంతం చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. భక్తులందరికీ ఆ దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులకు భారీగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో పుష్ప రెడ్డి, వేముల సత్యం, గాలి బాలాజీ, దినేష్ కుమార్, సుంకన్న, ఆది రెడ్డి, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు ఎస్సీ లా పట్టభద్రుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూన్ -24 (వార్త సంధ్య) : అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణ పొందుటకు గాను 2026-27 సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హత కలిగిన లా పట్టభద్రుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు జూన్ 20, 2026 నుండి జూలై 31, 2026 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో మూడు సంవత్సరాల శిక్షణకు ఎంపికైన లా పట్టభద్రులకు నెలకు రూ.3,000 స్టైఫండ్‌తో పాటు పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.50,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షలకు మించరాదని, షెడ్యూల్డ్ కులానికి చెందిన వారై ఉండాలని, లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, లా గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ జూన్ 20, 2026 నుండి ప్రారంభమై జూలై 31, 2026తో ముగుస్తుందని, అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 10, 2026న నిర్వహించ బడు తుందని తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, గది నెం.232, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం పెద్దపల్లి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

గతంలో ఒకే కార్పొరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు నిర్వహించాం. ఈ యేడు ఆషాఢ బోనాలను మూడు కార్పోరేషన్ల పరిధిలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నాం

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బోనాలను విజయవంతం చేయాలి

భక్తులకు సౌకర్యాల కల్పనతో ఏ లోటూ రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

జూమ్ మీటింగ్ ద్వారా ఎంసిఆర్ హెచ్‌ఆర్ డిలో నిర్వహిస్తున్న ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల భక్తి, ప్రజల సామూహిక విశ్వాసాలకు ప్రతీక అన్న మంత్రి

రాష్ట్రం నలుమూలల నుంచి బోనాల జాతర ఉత్సవాలను చూసేందుకు భక్తుల తరలివచ్చే పరిస్థితుల నేపథ్యంలో రవాణా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరిన మంత్రి సురేఖ

ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సురేఖ

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి యేడు లాగే ఈ యేడు బోనాల ఉత్సవాలను నిర్వహించాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 24 : తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్‌ఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిష నర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్‌డబీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్ఠతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

సీనియర్ రిపోర్టర్ అపర్ణ ఆత్మహత్య..

జర్నలిస్టు లోకంలో విషాదం



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 24 (వార్త సంధ్య) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టు వర్గాలను విషాదంలో ముంచెత్తిన ఘటన చోటుచేసుకుంది. సుజాతనగర్ మండల కేంద్రంలోని ఐలయ్య కాలనీకి చెందిన సీనియర్ రిపోర్టర్ చంద్రగిరి అపర్ణ బుధవారం రాత్రి తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే స్పందించినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలుస్తోంది. అపర్ణ మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అపర్ణ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చేతిపంపు మరమ్మతులతో నీటి సమస్యకు పరిష్కారం



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24(వార్త సంధ్య) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేతిపంపు చెడిపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి మరమ్మతు పనులను ప్రారంభించారు.

రవీంద్రభారతిలో భక్తిరసాన్ని పండించిన 'శ్రీకృష్ణ రాయబారం'



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 24. : హైదరాబాద్ రవీంద్రభారతి ప్రాంగణంలోని పాల్కురికి సోమన్న మూల వేదికపై తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవం 85వ రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం (24-06-2026) ప్రదర్శించిన 'శ్రీకృష్ణ రాయబారం' సుప్రసిద్ధ పౌరాణిక పద్యనాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తిరుపతి వేంకటకవులు రచించిన ఈ అద్భుత పౌరాణిక నాటకాన్ని శ్రీ చౌడేశ్వర నాట్యమండలి కళాకారులు హృద్యంగా వేదికపై ఆవిష్కరించారు. శ్రీకృష్ణుని శాంతి సందేశం, ధర్మాధర్మాల మధ్య సంఘర్షణ, మహాభారత ఇతివృత్తంలోని భావోద్వేగ ఘట్టాలను కళాకారులు తమ అభినయం, పద్యాల ఆలాపన, సంభాషణల ద్వారా ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా ప్రదర్శించి భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. నాటకంలో శ్రీకృష్ణుడిగా బి. నారాయణస్వామి, దుర్యోధనుడిగా మంతోజు సాల్వాచారి, కర్ణుడిగా మల్లాది వేంకటరమణ, వికర్ణుడిగా సి.హెచ్.వి.ఆర్.కె. మూర్తి, ధృతరాష్ట్రుడిగా వి.ఎల్. నరసింగరావు, భీష్ముడిగా పుల్లపట్ల వెంకటేశ్వర్లు, ద్రోణుడిగా మరదాపు రామమోహన్‌రావు, అశ్వద్ధామగా స్వర్ణ శ్రీనివాసరావు, విదురుడిగా తోట వెంకటేష్ తమ తమ పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. సంగీత సహకారాన్ని హార్మోనియంపై ఎన్. భాస్కరరావు అందించగా, బి. వెంకటస్వామి మేకప్ బాధ్యతలను నిర్వహించి పాత్రలకు జీవం పోశారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నర్సింహారెడ్డి, ఐఏఎస్, సహాయ సంచాలకులు పి. నర్సింలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. విజయ్‌కుమార్, సలహాదారు దినకర్ పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి విద్యానందాచారి మరియు శ్రీనివాస్ రాజులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారు. మొత్తం కార్యక్రమం కళాభిమానులను అలరించడంతో పాటు తెలుగు పౌరాణిక పద్యనాటకాల వైభవాన్ని మరోసారి చాటిచెప్పింది.

మద్దుకూరు గ్రామంలో గృహాల కేటాయింపులపై బీజేపీ ఆందోళన



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24 (వార్త సంధ్య) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు గృహాల లబ్ధి అందకుండా అన్యాయం జరుగుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. గ్రామంలో ఇప్పటికీ వందలాది కుటుంబాలు గడ్డి ఇళ్లు, డబ్బా రేకుల షెడ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, అర్హతలేని వ్యక్తులకు ప్రయోజనం చేకూరిందని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలు, ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా గృహాల కోసం లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారని, కొంతమందికి కేవలం మూడు క్వింటాళ్ల బియ్యం ఇచ్చి మిగతా నిధులను అప్పటి అధికార పార్టీ నాయకులు కాజేశారని ఆరోపించారు. అనంతరం కేసీఆర్ ప్రభుత్వం గృహాల అంశంపై కమిటీ ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ, ఆ హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. ఆనాటి అవినీతి, అక్రమాల ఫలితంగా నేడు సామాన్య ప్రజలే నష్టపోతున్నారని, గృహాల కోసం డబ్బులు చెల్లించి కూడా ఇళ్లకు నోచుకోని కుటుంబాలకు వెంటనే న్యాయం చేయాలని చంద్రుగొండ మండల బీజేపీ డిమాండ్ చేసింది. మద్దుకూరు గ్రామంలోని పెండింగ్ గృహాల సమస్యపై జిల్లా అధికారులు ప్రత్యేక విచారణ జరిపి, అర్హులైన కుటుంబాలకు గృహాలు మంజూరు చేయాలని కోరింది. ఈ అంశంపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు మరియు బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24(వార్త సంధ్య) : రాజు ఐపీఎస్ ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మాదక ద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి. జిల్లా ఎస్పీ రోహిత్ ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ గా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా పనితీరు 3 పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపైచట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలి అని తెలిపారు. గంజాయి వంటి మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని రిష్కారానికి కృషి చేస్తా అని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంకార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సై మధు ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకోవటానికి కారకులైన ఐదుగురికి జైలు శిక్ష.



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 24(వార్త సంధ్య) : అశ్వరావుపేట మండలం పేరాయి గూడెం నెహ్రూ నగర్కు చెందిన తగరం ముత్యాలరావు స్థానిక కెమిలాయిడ్స్ కర్మాగారంలో పనిచేసేవాడు. అతని భార్య శ్యామల అదే గ్రామానికి చెందిన తగరం వెంకటేశ్వర్లతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అంతేకాదు ప్రియుడుతో కలిసి భర్తను మానసికంగా హింసించింది. దీంతో మనస్థాపం చెందిన తగరం ముత్యాలరావు 2018 జులై 31 కెమిలాయిడ్స్ కర్మాగారం వెనుక ఉన్న మామిడి తోటలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఆత్మహత్య చేసుకోవడానికి తన భార్య శ్యామల తో పాటు ఆమె ప్రియుడు తగరం వెంకటేశ్వర్లు సూసైడ్ నోట్ రాశాడు. దాని ప్రకారం ఆనాటి ఎస్సై వేల్పుల వెంకటేశ్వరరావు 14 మంది పై జతీ. చీశీ. 178/2018 ఖ/రావఎ. 306 తీ/ష 34 అజూఎ కారణమని చేసి విచారణ చేపట్టారు. వాదోపవాదములు అనంతరం ఈ కేసులో నిందితులైన శ్యామలకు ఏడు సంవత్సరాల కట్టిన కారాగార శిక్ష, ఆమె ప్రియుడు వెంకటేశ్వరరావుకు పది సంవత్సరాలు కఠిన కారాగారి శిక్ష, అతని బంధువులు తగరం పుల్లారావుకు ఐదు సంవత్సరాలకట్టిన కారాగార శిక్ష, ఆమె ప్రియుడు వెంకటేశ్వరరావుకు పది సంవత్సరాలు కఠిన కారాగారి శిక్ష, అతని బంధువులు తగరం పుల్లారావుకు ఐదు సంవత్సరాల కారాగారి శిక్ష, రామారావు, నరసింహులకు మూడు సంవత్సరాల కారాగారి శిక్ష తో పాటు నిందితులందరికీ రూ. 10 వేలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కవిత బుధవారం తీర్పును వెలువడించారు. నిందితులకు శిక్ష పడటంలో కృషిచేసిన కోర్టు కానిస్టేబుల్ బి నాగేశ్వరరావు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె రాజారావు మరియు పివిడి లక్ష్మి లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసించారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలుకి పదవివిరమణ సత్కారం



ఎల్బీనగర్ , **జూన్ 24 (వార్త సంధ్య) :** మాధవ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మగుప్త దంపతుల పదవివిరమణ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ గారు మరియుకార్యదర్శి ఉయ్యాల యాదయ్య గౌడ్ మరియుమాజీ అధ్యక్షులు మునుకుంట్ల వెంకటరెడ్డి మరియు మద్దికరుణాకర్ రెడ్డి మరియు రాజారెడ్డి మరియు బొడ్ల మల్లికార్జున్ గుప్త మొదలగువారు పాల్గొని సన్మానించడం జరిగింది

అంగన్వాడీల సమస్యలపై డైరెక్టర్‌శృతి హోజా ను కలిసిన ఆడెపు వరలక్ష్మి

ప్రీ-ప్రైమరీ, టీఊ, ూX= డ్యూటీల రద్దు, పెండింగ్ జీతాలపై వినతి



హైదరాబాద్, జూన్ 24: అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై తెలంగాణ రాష్ట్ర (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.అంగన్వాడీలను ప్రీ-ప్రైమరీ పాఠశాలలుగా మార్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరమైన మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రీ-ప్రైమరీ విభాగంలో అర్హత కలిగిన అంగన్వాడీ టీచర్లకే తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.అంగన్వాడీలపై అదనపు భారంగా మారిన బూత్ లెవల్ ఆఫీసర్ , ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ విధులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధులు నిర్వహించడం వల్ల అసలు సేవలకు అంతరాయం కలుగుతోందని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అప్‌గ్రేడ్ అయిన అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అంగన్వాడీ సిబ్బందికి జీతాలు చెల్లించేలా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలన్నింటిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆడెపు వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రేణుక, శోభ, కవిత, శ్రీలత, లక్ష్మి, పద్మ, అనిత, రమ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి వచ్చిన విద్యార్థులపై అక్రమ అరెస్టులు దారుణం: యుఎస్ఎఫ్ఐ


ప్రభుత్వ అణచివేతతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని చంద్లాపురం మధు హెచ్చరిక




హైదరాబాద్, **జూన్ 24 (వార్త సంధ్య) :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో సెక్రటేరియట్' కార్యక్రమాన్ని అడ్డుకోవడం, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అణచివేత చర్యలతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ఆశించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు నిరాశే మిగిలిందని ఆయన అన్నారు. "తెలంగాణ పబ్లిక్ స్కూల్స్" పేరుతో భారీగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలపై నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. రూ.10 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల భారం, అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు లేకపోవడం, గురుకులాల పరిస్థితి, బాసర ట్రిపుల్ ఐటీ సమస్యలు, పాఠశాలల్లో అల్పాహార పథకం అమలు కాకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో యుఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని చంద్లాపురం మధు హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్ గంటా రామకృష్ణ ప్రతిభ

యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు



పార్వతీపురం మన్యం, జూన్ 24 (వార్త సంధ్య ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని డాన్ బోస్కో స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన టెక్నికల్ అసిస్టెంట్ గంటా రామకృష్ణ విశేష ప్రతిభ కనబరిచారు.సీనియర్ వ్యాసరచన విభాగంలో "ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగా" అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి పాల్గొన్న పోటీదారులను అధిగమించి ప్రథమ స్థానం సాధించారు. అలాగే యోగా స్లోగన్ విభాగంలో ద్వితీయ స్థానం దక్కించుకుని రెండు విభాగాల్లోనూ ప్రతిభ చాటారు.



"యోగాను ప్రేమిద్దాం – ఒత్తిడిని జయిద్దాం", "యోగా ఉంటే మన చెంత – ఆరోగ్యానికి నిశ్చింత" వంటి ఆకర్షణీయమైన స్లోగన్లతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందు కున్నారు. వీరఘట్టం మండలంలో వి.బి.జి.ఆర్.జి టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంటా రామకృష్ణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు.ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో కూడా ఆయన సాహిత్య ప్రతిభకు ఘన సత్కారం లభించింది. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే సాహిత్యం, యోగా, సామాజిక రంగాల్లో విశేష కృషి చేస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందుతున్నారు.అలాగే యోగాంధ్ర మన్యం జిల్లా యోగా పోటీలలో న్యాయనిర్ణేతగా కూడా సేవలందించారు. రాష్ట్ర స్థాయిలో పార్వతీపురం మన్యం జిల్లాకు గుర్తింపు తీసుకురావడం పట్ల యోగా దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజారాపు అచ్చెన్నాయుడు, పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీకి టోమో స్వాగతం

మూడు సంవత్సరాల పన్ను రాయితీ కల్పించాలి -- సింగిల్ డిజిట్ హోర్డింగ్‌లకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలి చిన్న, మధ్య తరహా ఏజెన్సీలకు అనుకూలంగా ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం అభినందనీయం ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నారు.



హైదరాబాద్, జూన్ 24 (వార్త సంధ్య): హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం.173)ను తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ హర్షాతిరేకంతో స్వాగతించింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ూమీ అధ్యక్షుడు సయ్యద్ ఇష్రత్ మెహ్దీ మాట్లాడుతూ, జి.ఓ. నెం.173 ద్వారా తీసుకొచ్చిన నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ రంగంలో పారదర్శకత, భద్రత, బాధ్యతాయుత నిర్వహణ, క్రమబద్ధమైన నియంత్రణకు కీలకమైన ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. చిన్న, మధ్య తరహా అడ్వర్టైజింగ్ ఏజెన్సీలకు అనుకూలంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం అభినందనీయమని పేర్కొన్నారు. ూమీ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ మాట్లాడుతూ, పట్టణ ప్రకటనల రంగాన్ని క్రమబద్ధీకరిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రజల భద్రత, నగర సౌందర్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పాలసీ స్వాగతించదగ్గదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సమగ్ర మార్గదర్శకాల రూపకల్పనలో భాగస్వాములైన జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి అధికారులను అభినందించారు. నూతన పాలసీలో భాగంగా వాణిజ్య భవనాలపై గరిష్ఠంగా జి04 అంతస్తుల వరకు మాత్రమే రూఫ్‌టాప్ ప్రకటనలకు అనుమతి కల్పించారని, నివాస, వారసత్వ, మతపరమైన భవనాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులపై ప్రకటనలను నిషేధించారని తెలిపారు. ప్రకటన విస్తీర్ణాన్ని గరిష్ఠంగా వెయ్యి చదరపు అడుగులకు పరిమితం చేయడంతో పాటు అడ్వర్టైజ్‌మెంట్ రెగ్యులేటరీ కమిటీ (ూ=ఙ) అనుమతి తప్పనిసరి చేశారని పేర్కొన్నారు. ప్రైవేట్, వాణిజ్య ప్రాంగణాల్లో యూనిపోల్స్ ఏర్పాటుకు అనుమతి కల్పించడంతో పాటు ప్రధాన కూడళ్లకు వంద అడుగుల దూరంలో, ఫ్లైఓవర్లు, ర్యాంపులకు యాభై అడుగుల పరిధిలో ప్రకటన బోర్డులకు నిషేధం విధించడం రహదారి భద్రతకు దోహదపడుతుందని చెప్పారు. అనుమతి పొందిన ప్రతి నిర్మాణానికి క్యూ ఆర్ కోడ్, జియో ట్యాగింగ్ తప్పనిసరి చేయడం, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు అవకాశం కల్పించడం వల్ల రంగంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. అయితే, నూతన పాలసీ అమలులో భాగంగా అవుట్‌డోర్ మీడియా రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు పన్ను రాయితీ కల్పించాలని ూమీ ప్రతినిధులు కోరారు. సింగిల్ డిజిట్ హోర్డింగ్‌లకు ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హోర్డింగ్‌ల ఏర్పాటు విషయంలో ఏజెన్సీల మధ్య సమన్వయం పెంపొందించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2020లో అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. సందర్భంగా తమ సమస్యలను వివరించినప్పటికీ స్పందన లభించలేదని, అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న రేవంత్ రెడ్డి తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రిగా ఆ మాటను నిలబెట్టుకున్నారని ూమీ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ తెలిపారు. "ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఏజెన్సీలు రంగంలోకి వచ్చే అవకాశం ఉంది. దాంతో ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తాం. ఇందిరమ్మ పాలనకు మా అండ ఎప్పుడూ ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. ూమీ సంయుక్త కార్యదర్శి ఎస్. మధు మాట్లాడుతూ, నూతన మార్గదర్శకాల అమలుతో హైదరాబాద్ అర్బన్ రీజియన్‌లో ఆధునిక, క్రమబద్ధమైన, స్థిరమైన అవుట్‌డోర్ ప్రకటనల వాతావరణం ఏర్పడి నగరాభివృద్ధికి మరింత తోడ్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పాలసీ సమర్థవంతమైన అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం, స్థానిక సంస్థలతో కలిసి పనిచేయడానికి తమ సంఘం కట్టుబడి ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అవుట్‌డోర్ ప్రకటనలు, మీడియా మౌలిక సదుపాయాల రంగానికి చెందిన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (ూమీ), ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ ప్రతినిధులతో కలిసి నైతిక, సురక్షిత, స్థిరమైన ప్రకటనల రంగాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నలుమూలల నుండి ఉన్న పలు ఏజెన్సీ లకు చెందిన వారు హాజరైయ్యారు. ప్రెస్ మీట్ అనంతరం ప్రెస్సీ క్లబ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

రౌడీషీట్ లేకుంటే నేనూ లీడరే


బల్దియా ఎన్నికలపైనే అందరి దృష్టి పోలీసులు, రాజకీయ నేతలను ఆశ్రయిస్తున్న నేరస్థులు రౌడీషీట్‌ను తొలగించుకునేందుకు నానాతంటాలు రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్ కోసం వ్యూహాలు తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యువతను చేరదీస్తున్న తీరు




డబ్బులకు ఇబ్బంది లేదు. లోకల్ పలుకుబడి ఉండటంతో రాజకీయంగా వెలిగి పోవాలని ఆశ పుడుతోంది. అయితే అడ్డంకులుగా వెంటాడుతున్న పాత కేసులు స్థానికంగా రౌడీషీటర్ అనే పేరుతో తీవ్రంగా వేధిస్తోంది. త్వరలోనే హైదరాబాద్‌లోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో బల్దియా ఎన్నికలనే ప్రచారంతో సీటు తెచ్చుకొని కార్పొరేటర్‌గా గెలవాలని ఎంతో మంది ఆశగా చూస్తున్నారు. పాత కేసులు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీటర్‌గా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కొందరు ఆ పేరును తొలగించుకునేందుకు నానాతంటాలు పడాల్సి వస్తోంది. పోలీసు అధికారులు, రాజకీయ నేతలను సంప్రదించి తమపై ఉన్న షీట్ ఎలాగైనా తొలగించేలా చూడాలని బేరసారాలు ఆడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మరికొందరు రౌడీషీట్ తొలగించుకునేందుకు ఏకంగా కోర్టులనే ఆశ్రయిస్తున్నారు. రాజేంద్రనగర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ఓ వ్యక్తికి గుర్తింపు ఉంది. కుల, మత బేధాల్లేకుండా తనవద్దకు వచ్చిన వారికి ఫండ్స్ ఇస్తుంటాడు. ఎప్పటినుంచో ప్రజాప్రతినిధిగా గెలవాలని అతనికి ఎప్పటినుంచో కోరిక. కానీ అయనపై పోలీసు కేసులున్నాయి. గతంలో జరిగిన పలు గొడవల్లో నేరుగా ప్రమేయం ఉండటంతో పండగలు, ఉత్సవాల సమయంలో పోలీసులు అతడిని బైండోవర్ చేస్తుంటారు. తనపై ఉన్న హిస్టరీ షీట్ తొలగించాలని ఇటీవల ఓ రాజకీయ నాయకుడిని ప్రాధేయపడుతున్నాడు.పాతబస్తీ పరిధిలో ఒక నాయకుడు నెల రోజుల నుంచి 20 మందిని వెంటేసుకుని తిరుగుతూ పోషిస్తున్నాడు. వారికి భోజనం, వాహనాలకు పెట్రోల్, డీజిల్ వంటివన్నీ సమకూరుస్తూ ఖర్చులు భరిస్తున్నాడు. అక్రమంగా డబ్బు వసూలు చేసి, సేవా కార్యక్రమాల ముసుగులో మోసాలకు పాల్పడిన ఘరానా మాయగాడు రెండు పార్టీలు తనకే కార్పొరేటర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తాయని లోకల్‌గా ప్రచారం చేసుకుంటున్నాడు.సికింద్రాబాద్ పరిధిలో ఒక వ్యాపారి తనపై ఉన్న పాత కేసు నుంచి బయట పడేయాలంటూ ఓ పోలీసు ఉన్నతాధికారిని ఆశ్రయించాడు.గోల్కొండ జోన్‌పరిధిలో ఓ చోటా నేత ఓటర్లను ఆకట్టుకునేందుకు 30 నుంచి 40 మందిని వెంటేసుకొని తిరుగుతున్నాడు. వీరి కోసం ఇంటి వద్ద ప్రత్యేకంగా కిచెన్ సైతం ఏర్పాటు చేశాడు. భోజనాలు వంటివన్నీ పెడుతున్నారు.ఈ ఏడాది అక్టోబరు, నవంబరు నెలల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగొచ్చనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో భాగ్యనగరంలోని పలువురు ఆశావహులు అప్రమత్తమయ్యారు. ముందుగానే తమ బలాబలాలు చాటుకునేందుకు స్థానికంగా యూత్‌ను దగ్గరకు చేరదీస్తున్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు కార్యక్రమాలకు పిలుపు లేకున్నా, అతిథులుగా వెళ్తున్నారని ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కొత్తగా సోషల్ మీడియాలో ఖాతాలు తెరచి స్థానిక సమస్యలను విపరీతంగా పోస్ట్ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల దృష్టిలో పడితే టికెట్ వస్తుందని, స్థానికులను ప్రసన్నం చేసుకుంటే కార్పొరేటర్‌గా సునాయసకంగా గెలుస్తామనే ధీమాతో కొందరు చేస్తున్న ఆర్భాటం చర్చనీయాంశంగా మారింది. జీహెచ్ఎంసీ ఎన్నికలను అక్టోబరు, నవంబరు నెలలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసమే ఇటీవల నగరానికి నలువైపులా మెరుపు వేగంతో శంకుస్థాపనలు అభివృద్ధి పనులు చేశారనే చర్చ నడుస్తోంది.సర్ పేరుతో జరగనున్న ఓటరు సవరణ కార్యక్రమం అక్టోబరు రెండో వారంతో ముగియనుంది. దీంతో ఆ ఓటరు జాబితా ఆధారంగా అదే నెలలో కొత్తగా ఏర్పడిన డివిజన్లకు పోలింగ్ సెంటర్లను నిర్ణయిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే రిపోర్టుల ఆధారంగా డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఆ రెండు ప్రక్రియలు పూర్తవగానే నవంబరులో ఎన్నికల ప్రకటన జారీ అవుతుందని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

నల్గొండలో ఫ్యామిలీ హత్యకేసులో వీడని మిస్టరీ

అసలు ఆ రాత్రి ఏం జరిగింది పోలీసులకు సవాల్‌గా మారిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురి హత్య కేసు ఇంటికి సమీపంలో సీసీటీవీ కెమెరాలు, కాల్ డేటా విశ్లేషిస్తున్న పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు





రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లాలోని సాగర్ రోడ్డు పరిధిలో తెలంగాణ కాలనీలో నలుగురు కుటుంబ సభ్యుల దారుణ హత్య ఉదంతం మిస్టరీ వీడటం లేదు. సోమవారం వెలుగులోకి వచ్చిన ఈ మర్డర్‌కు సంబంధించిన ఆనవాళ్లను సేకరించడం పోలీసులకు సవాల్‌గా మారింది. మహ్మద్ సుల్తాన్ (45), అతని భార్య హసీనా(38), కుమారుడు ముజామిల్(19), కుమార్తె అఫ్రోరా(14)లది హత్యే అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఫోరెన్సిక్, పోలీసు అధికారులు హత్యలు జరిగిన నివాసానికి మంగళవారం వెళ్లి కీలక ఆధారాలు సేకరించారు. అనంతరం జనరల్ ఆసుపత్రిలో సంబంధిత మృతదేహాలకు శవపరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించారు.ఈ నెల 19వ తేదీన(శుక్రవారం) సుల్తాన్ తన బ్యాగుల వ్యాపారం ముగించుకుని రాత్రి ఇంటికి చేరుకున్నాడు. అదేరోజు టీచరుగా పనిచేస్తున్న హసీనా తన కుమార్తె అఫ్రోరాతో కలిసి బడికి వచ్చి వెళ్లిందని పాఠశాల నిర్వాహకులు చెబుతున్నారు. ముజామిల్ రాత్రి 10 గంటల వరకు షాప్‌లో పనిచేసి ఇంటికి వచ్చాడు. ఆ రోజు రాత్రి 11 గంటల నుంచి 20వ తేదీ ఉదయం 4 గంటల మధ్య ఆ ఇంట్లో ఏం జరిగిందనే విషయం మాత్రం అంతు చిక్కట్లేదు. అయితే ఆ అర్ధరాత్రి ఆ ఇంటి నుంచి పెద్దఎత్తున బచావ్ బచావ్ అనే హాహాకారాలు వినిపించాయని స్థానికులు చెబుతున్నారు. ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు ఆయుధాలతో నలుగురిపై విచక్షణరహితంగా దాడిచేసిన గాయాలున్నాయని డాక్టర్లు తెలిపారు. నలుగురిని అంతమొందించిన అనంతరం వారిపై చద్దర్లను కప్పారు. ఇంట్లోకి ఎవరూ రాకుండా గేట్‌కు లాక్ వేశారు. మృతదేహాలు కుళ్లిపోయినట్లయితే ఆధారాలు సేకరించడం పోలీసులకు కష్టసాధ్యమైన పని. అందుకే దుండగులు ఈవిధంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.సుల్తాన్ ఇంట్లో రెండు నెలల క్రితం జరిగిన చోరీ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిరేకల్‌కు చెందిన హసీనాకు వారసత్వంగా ఆమె తల్లిదండ్రులు ఇక్కడ ఇంటి స్థలాన్ని ఇచ్చారని ఆమె కష్టార్జితంతోనే రెండేళ్ల క్రితం ఈ ఇంటిని నిర్మించుకున్నారని..నల్గొండ పాతబస్తీకి చెందిన సుల్తాన్ మొదటి భార్య చనిపోవడంతో హసీనాను వివాహం చేసుకుని ఆమె నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నారని, పిల్లలిద్దరూ మొదటి భార్య పిల్లలని స్థానికులు తెలిపారు. ఈ నెల మొదటి వారంలో ఈ నలుగురు మిర్యాలగూడ, భువనగిరిలో జరిగిన బంధువుల పెళ్లి వేడుకకు వెళ్లి వచ్చారని అప్పటినుంచి ఈ కుటుంబంలో గొడవలు పెరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ హత్యలకు గల కారణాలపై ఏఎస్పీ రమేశ్, డీఎస్పీ శివరాంరెడ్డితో పాటు డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం బృందాలుగా ఏర్పడి విచారణ చేస్తున్నారు. ఇంటి సమీప సీసీ కెమెరాలు, నలుగురి కాల్స్ డేటాను పోలీసులు విశ్లేషిస్తున్నారు. పోలీసులు ఇల్లంతా పరిశీలించగా బీరువా తెరిచి ఉంది. సామాన్లు చిందర వందరగా ఎక్కడివక్కడ పడున్నాయి. అయితే గతంలో ఒకసారి వీరి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయంపై గతంలో నల్గొండ వన్‌టౌన్‌లో ఫిర్యాదు అందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో రెండోసారి కూడా దుండగులు ఇంట్లోకి వచ్చి పదునైన ఆయుధాలతో వీరిని హతమార్చినట్లు తెలుస్తోంది. అలాగే ఇంట్లో ఉన్న సొమ్ముతో పారిపోయినట్లు సమాచారం.వీరికి పాత కక్షలు ఏవైనా ఉన్నాయా అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి వరకు ప్రకాశం బజార్‌లోని ఏసీ మెకానిక్ షాప్‌లో ముజామిల్ విధులు నిర్వహించినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది.

రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా
ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు





సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్‌మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్‌మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటిషీయన్లు. రోజ్‌మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

1 / 5

రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్‌మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్‌మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

2 / 5

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్‌మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్‌మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

3 / 5

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్‌మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్‌మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్‌మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్‌మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్‌మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది



ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?
వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!



థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

సాల్టెడ్ నట్స్

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

కాల్చిన చేపలు

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

పాల ఉత్పత్తులు

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

గుడ్లు

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

క్యాబేజీ, బ్రోకలీ

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

పండ్లు

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

తయారీ విధానం:

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.

2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.

3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.

4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.

5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.

6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.

7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..




పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

హైదరాబాద్‌లో కొత్త 'షార్ట్ కట్' రోడ్లు!

రియల్ ఎస్టేట్ లో తర్వాతి హాట్ స్పాట్స్ ఇవే!భాగ్యనగరం హైదరాబాద్‌శరవేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక భారీ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్ , మూసీ కారిడార్‌ను కలుపుతూ 7 కొత్త లింక్ రోడ్లను నిర్మించనున్నారు. ఏయే ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది ముఖ్యంగా బుద్వేల్, కొత్తవాల్‌గూడ, , గండిపేట వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు ఈ కొత్త రోడ్లు వరంగా మారనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఇప్పటికే అనేక భారీ ఎవీణూ లేఅవుట్లు , రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. కొత్త రోడ్ల వల్ల ఈ ప్రాంతాల నుండి సిటీ లోపలికి లేదా విమానాశ్రయానికి వెళ్లడం చాలా సులభం అవుతుంది. ప్రతిపాదిత 7 కొత్త రోడ్లు ఇవే.. ప్రభుత్వం సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ కింది రూట్లలో రోడ్లు రాబోతున్నాయి.. ఒస్మాన్ సాగర్ నుండి నార్సింగి: 5.4 కిలోమీటర్లు (30 మీటర్ల వెడల్పు) ఒస్మాన్ సాగర్ నుండి సర్వీస్ రోడ్: 2.3 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ్ నుండి బుద్వేల్ లేఅవుట్: 1.1 కిలోమీటర్లు బుద్వేల్ లేఅవుట్ నుండి శివమ్ రోడ్: 3.5 కిలోమీటర్లు రాజేంద్రనగర్ పోలీస్ క్వార్టర్స్ నుండి ఎయిర్‌పోర్ట్ రోడ్ (శంషాబాద్): 5 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ్ నుండి బుద్వేల్ లేఅవుట్ : 3 కిలోమీటర్లు ఇస్తానా విల్లాస్ నుండి గండిపేట రోడ్: 1.2 కిలోమీటర్లు రియల్ ఎస్టేట్‌పై ప్రభావం సాధారణంగా ఎక్కడైతే కనెక్టివిటీ పెరుగుతుందో, అక్కడ భూముల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఈ 7 కొత్త రోడ్ల వల్ల గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎఎనవతీఎఘఎ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత పుంజుకోనుంది. కొత్తగా ఇల్లు లేదా ప్లాట్లు కొనాలనుకునే వారికి ఇవి హాట్ స్పాట్‌లుగా మారనున్నాయి.



ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ నుండి నగరం లోపలికి రావాలంటే కొన్ని ప్రధాన జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ 7 లింక్ రోడ్లు "షార్ట్ కట్" మార్గాలుగా పనిచేస్తాయి. దీనివల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ఇంధనం కూడా ఆదా అవుతుంది. 2047 నాటి ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్లను డిజైన్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా రాబోతున్న ఈ మౌలిక సదుపాయాలు హైదరాబాద్ భవిష్యత్తును మార్చబోతున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం ఏడు రహదారుల నిర్మాణం మాత్రమే కాదు, ఇది హైదరాబాద్ నగరం వెలుపలి వైపు ఏ విధంగా విస్తరించబోతోంది అనే దానికి ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్. సాధారణంగా మెట్రో నగరాల్లో రింగ్ రోడ్లు అభివృద్ధి చెందాక, నగరం లోపలి భాగాలకు, రింగ్ రోడ్డుకు మధ్య కనెక్టివిటీ లేక ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడమే ఈ 7 లింక్ రోడ్ల ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారులు రాబోతుండటం వల్ల, మూసీ పరివాహక ప్రాంతం అర్బన్ హబ్‌గా మారే అవకాశం ఉంది. 2047 నాటి ట్రాఫిక్ అంచనాలను దృష్టిలో ఉంచుకుని, 100 నుండి 120 అడుగుల వెడల్పుతో ఈ రోడ్లను రూపొందిస్తుండటం భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ఉంది.

హైదరాబాద్ ఎండలు ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌ను భానుడు భయపెడుతున్నాడు. నగరంలో ఎండలు మండిపోతుండటంతో వాతావరణ శాఖ ఏప్రిల్ 16 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నగరం అంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగంపై తీవ్ర ఒత్తిడి పడనుండటంతో నగరవాసులు, బిల్డర్లు అప్రమత్తమవుతున్నారు. ఈ సవాల్‌తో కూడిన వారంలో నిత్యావసర వనరుల కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.ముఖ్యంగా ఉప్పల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఎండ ప్రభావం అప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల నుంచి జలమండలి పోర్టల్ ద్వారా వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయి. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు అనవసర వినియోగంపై ఆంక్షలు విధిస్తున్నాయి. ప్రతి ఇంటికీ కనీస అవసరాలకు సరిపడా నీరు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ ఎండలు: నీటి పొదుపు ఇలా..సాయంత్రం వేళ నీటి కొరత రాకుండా ఉండాలంటే అద్దెదారులు, యజమానులు నీటిని నిల్వ చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అటు బిల్డర్లు కూడా మధ్యాహ్నం ఎండ నుంచి కార్మికులను రక్షించేందుకు పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. చాలా చోట్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు పనులను నిలిపివేస్తున్నారు. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పనులు సురక్షితంగా సాగేలా చేస్తాయి.యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?విద్యుత్ వినియోగం.. జాగ్రత్తలు ఇవే!ఎండల ధాటికి ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ డిమాండ్ అమాంతం పెరుగుతోంది. పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఉండాలంటే ఏసీలను 24 డిగ్రీల వద్ద సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, లోడ్‌ను తట్టుకునేలా వైరింగ్ వ్యవస్థ ఉందో లేదో యజమానులు ఒకసారి చెక్ చేసుకోవాలి. సరైన మెయింటెనెన్స్ ఉంటేనే వేసవిలో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తగినంత నీరు తాగుతూ ఇంట్లోనే ఉండటం సురక్షితం. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ, అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను పాటించాలి. ఈ ఆరెంజ్ అలర్ట్ సమయంలో నగరవాసుల సహకారం ఎంతో కీలకం. ముందస్తుగా సిద్ధమైతేనే ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు.

బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది. పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది.మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ంక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు



హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (గ్రూప్ కాంశీఖఘ్ఘం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

' డిక్లరేషన్'కు 88 దేశాల సంతకాలు అశ్వినీ వైష్ణవ్

దిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో

దిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'దిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు దిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించినిటట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."దిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'దిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."– కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై దిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్వెస్టేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్

ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు

క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు


కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ

ఏప్రిల్ నుంచి అందుబాటులోకి



దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



‘స్టూడెంట్’గా మేఘాంశ్ శ్రీహరి.. ఫస్ట్ లుక్ వైరల్

రాజ్‌దూత్, కోతి కొమ్మచ్చి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు దివంగత నటుడు, రియల్ స్టార్ శ్రీహరి కుమారుడు మేఘాంశ్ శ్రీహరి. లాంగ్ గ్యాప్ తర్వాత కొత్త సినిమాతో అప్‌డేట్‌తో హాయ్ చెప్పాడు. మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తోన్న చిత్రం స్టూడెంట్ బాలు తత్వమసి డైరెక్ట్ చేస్తున్నఈ మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మేఘాంశ్ శ్రీహరి డ్రాయింగ్ లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో పేపర్‌పై కొన్ని కొటేషన్లను గమనించవచ్చు. ధైర్యం కలిగిన ఒక్క వ్యక్తి మెజారిటీ అవుతాడు.. మెంటల్ మాస్ తుఫాన్ రాబోతుందంటూ రిలీజ్ చేసిన లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమా హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

రూ. 50 కోట్ల క్లబ్బులోకి ‘మా ఇంటి బంగారం’



బాక్సాఫీస్ వద్ద ‘మా ఇంటి బంగారం’ రికార్డులు సృష్టిస్తోంది. దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత సమంత నటించిన చిత్రమిది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు కథ, కథనం అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించాడు. భారీ అంచనాలతో ఈ నెల 19న విడుదలైన ఈ మూవీ తొలి రోజు మిక్స్‌డ్ టాక్ సంపాదించుకుంది. రెండో రోజు నుంచి నెమ్మదిగా పుంజుకొని వీకెండ్‌లో భారీ కలెక్షన్స్ రాబట్టింది. ఫ్యామిలీ ఆడియన్స్, ముఖ్యంగా మహిళలు ఈ చిత్రంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. తొలి రోజు ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 13 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇక కేవలం నాలుగు రోజుల్లోనే హాఫ్ సెంచరీ(రూ.50 కోట్లు) కొట్టి రికార్డు క్రియేట్ చేసింది. నాలుగు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ. 50 కోట్ల వసూలు వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ చిత్రానికి రూ. 30 కోట్ల బడ్జెట్ అయినట్లు సమాచారం. ఇప్పటికే ఓటీటీ, శాటిలైట్స్, ఆడియో రైట్స్ రూపంలో రూ. 35 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక థియేటర్స్‌లోనూ భారీ కలెక్షన్స్ రాబదుతోంది. మొత్తంగా గ్యాప్ తీసుకొని వచ్చిన సమంతకు ‘మా ఇంటి బంగారం’తో భారీ బ్లాక్ బస్టర్ దక్కింది.

‘పెద్ది’ తర్వాత మారిన బుచ్చిబాబు ప్లాన్ .. ఇక లాంగ్ గ్యాప్‌లకు గుడ్‌బై




టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. ‘ఉప్పెన’ సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు.వీశీజఅవం దీంతో ‘ఉప్పెన’ తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’ ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ‘పెద్ది’ విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ‘పెద్ది’ తర్వాత బుచ్చిబాబు గతంలా సంవత్సరాల తరబడి విరామం తీసుకోవాలని భావించడం లేదట. కొంతకాలం విశ్రాంతి తీసుకున్న తర్వాత వెంటనే కొత్త కథలపై దృష్టి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. స్టోరీ డెవలప్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేసి, గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా పలువురు స్టార్ హీరోలతో ఆయన కాంబినేషన్‌లపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం ఆయన పూర్తిగా కొత్త కథ అభివృద్ధిపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.



2027 ప్రభాస్ నామ సంవత్సరం.. ఒకటి కాదు మూడు భారీ ట్రీట్స్ ప్లాన్ చేస్తున్న రెబల్ స్టార్

ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. ‘బాహుబలి’ తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన ‘రాజా సాబ్’ సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘ఫౌజీ’పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ‘ఫౌజీ’ 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న ‘స్పిరిట్’ ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు ‘బాహుబలి’ ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ‘బాహుబలి’ ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ‘ఫౌజీ’ కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్ లభించినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు ‘ప్రభాస్ నామ సంవత్సరం’గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ‘స్పిరిట్’, ‘ఫౌజీ’, ‘బాహుబలి: ది ఎటర్నల్ వార్’ చిత్రాలు ఒకే ఏడాదిలో విడుదలైతే భారతీయ సినీ పరిశ్రమలోనే అరుదైన రికార్డులు నమోదయ్యే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఈ ప్రాజెక్ట్‌ల అధికారిక విడుదల తేదీలపైనే ఉంది.



‘ది పారడైజ్’ రిలీజ్‌పై క్లారిటీ వచ్చినట్టేనా..

నాని పాన్ ఇండియా మూవీకి కొత్త రిలీజ్ డేట్ టాక్!

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది పారడైజ్’పై ప్రేక్షకుల్లో రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ‘దసరా’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ కాంబినేషన్ మరోసారి కలిసి పని చేస్తుండటంతో సినిమా ప్రకటించినప్పటి నుంచే భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఈ చిత్రం విడుదల తేదీ విషయంలో గత కొంతకాలంగా అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 మార్చిలో విడుదల చేయాలని మేకర్స్ భావించినట్లు ప్రచారం జరిగింది. అనంతరం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆగస్టు విడుదలకు సంబంధించి కూడా అధికారిక ప్రకటన రాకపోవడంతో సినిమా డిసెంబర్‌కు వెళ్లే అవకాశముందని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ‘ది పారడైజ్’ను సెప్టెంబర్ 25, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ‘ది పారడైజ్’ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమాను అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా డిజైన్ చేస్తూ, పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని మేకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా అంచనాలను దాటి భారీ స్థాయికి చేరినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయినప్పటికీ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నారట. కంటెంట్, మేకింగ్ స్కేల్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. మరోవైపు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక ప్రతినాయక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కూడా ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.అలాగే బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ తారాగణం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘దసరా’ తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సంగీతం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు. ‘ది పారడైజ్’ను కేవలం తెలుగు సినిమా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.